www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
# తెలంగాణ దిక్సూచి
శనివారం । 18 । ఏప్రిల్ । 2026



# పుస్తక పఠనంతో ఉజ్వల భవిత

- ప్రతి విద్యార్థి చదివే నైపుణ్యం సాధించాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఎవ్రీ చైల్డ్ రీడ్స్ ద్వారా పఠనంలో గణనీయమైన పురోగతి
- ఉపాధ్యాయుల కృషి ఫలితం 29 వేల మంది విద్యార్థులకు పఠన నైపుణ్యాలు
- ఇండిపెండెన్స్ డే నాటికి వంద శాతం లక్ష్యం సాధించాలి
- ముదిగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "ఎవ్రీ చైల్డ్ రీడ్స్ సెలబ్రేషన్స్" కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ప్రతి విద్యార్థి చదివే నైపుణ్యం సాధించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ముదిగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "ఎవ్రీ చైల్డ్ రీడ్స్ సెలబ్రేషన్స్" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ముదిగొండ మండలంలోని మిగతా.. 2లో




# గోల్డెన్ అవర్‌తో ప్రాణ రక్షణ

**'గోల్డెన్' సమయంలో సరైన చికిత్స అందించాలి**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ, అక్షిత బ్యూరో:** రోడ్ ప్రమాదాల సమయంలో డ్రైవర్లు 'గోల్డెన్ అవర్' మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని, క్షతగాత్రులకు అవసరమైన చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్, రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న 'అరైవ్ – అలైవ్' కార్యక్రమం నేపథ్యంలో శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో "గోల్డెన్ అవర్" అంశంపై డ్రైవర్ లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మిగతా.. 2లో




# రోడ్డు భద్రత సామాజిక బాధ్యత

- 'అరైవ్ అలైవ్' లక్ష్యంగా ముందుకు సాగాలి
- డీజీపీ బి.శివధర్ రెడ్డి

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** వాహనంపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ క్షేమంగా తమ ఇళ్లకు చేరుకోవాలనే ప్రధాన ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్, రవాణా శాఖల సమన్వయంతో 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని ఒక సామాజిక ఉద్యమంగా చేపట్టిందని తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి శివధర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య కంటే రోడ్డు ప్రమాదాలే అతిపెద్ద సవాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డీజీపీ ప్రసంగిస్తూ పలు ముఖ్యాంశాలను వివరించారు.రోడ్డు భద్రత అనేది కేవలం పోలీస్, రవాణా శాఖల బ[illegible] మాత్రమే కాదని, వార్డు మెంబర్ నుండి ముఖ్యమంత్రి వరకు అందరూ ఇందులో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని తెలిపారు. అందుకే మొదటిసారిగా పోలీస్ శాఖ కార్యక్రమాన్ని 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో చేర్చడం జరిగిందన్నారు. జిల్లాలో జరుగుతున్న ప్రమాదాల్లో 70 శాతం మరణాలు ద్విచక్ర వాహనదారులవే ఉంటున్నాయి. బైక్ నడిపే వారితో పాటు వెనుక కూర్చున్న వారు కూడా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, తప్పనిసరిగా స్ట్రిప్ పెట్టుకోవాలని సూచించారు. హెల్మెట్ పెట్టుకుంటే వెంట్రుకలు ఊడిపోతాయనేది కేవలం అపోహ మాత్రమేనని, తనకు జుట్టు ఊడిపోవడానికి హెల్మెట్‌కు మిగతా.. 2లో

# అజాగ్రత్త పయనం ప్రాణాలకు ముప్పు

- యువత ఓవర్ స్పీడ్ మానుకోవాలి
- సూర్యాపేటను రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి
- తెలంగాణ జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

అజాగ్రత్తగా ప్రయాణంతో మానవాళి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని,దీనివల్ల ఆయా కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని,అట్టి ప్రమాదాలను అరికట్టాలంటే సూర్యాపేట జిల్లాను రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్దులు కావాలని తెలంగాణ జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్యమిశ్రా పిలుపునిచ్చారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్ – అలైవ్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ముందుగా స్థానిక కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా నుండి రోడ్డు భద్రతపై నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పిల్లలమర్రి వద్ద




బ్లాక్ స్పాట్స్ లను పరిశీలించిన తదుపరి రుద్ర0గి కన్వెన్షన్ హాల్ నందు పోలీస్ శాఖ ఆద్వర్యంలో విద్యార్ధులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కోదాడ శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి,కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,ఎస్పీ కె.నరసింహలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏడాది రోడ్డు ప్రమాదలతో ఎంతో మంది ప్రాణాలను కోల్పోతున్నారని,ఈ నేపద్యంలో రోడ్డు భద్రతను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణ కొరకై అవగాహన కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. మిగతా.. 2లో

## పుస్తక పఠనంతో ఉజ్వల భవిత

మొదటి పేజీ తరువాయి..

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో మమేకమై వారి పఠన నైపుణ్యాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు స్కిట్లు ప్రదర్శించడం కథలు చదవడం ఆత్మ విశ్వాసంతో పఠనం చేయడం వంటి కార్యక్రమాలు చూసి తాను ఎంతో ఆనందానికి లోనయ్యానని కలెక్టర్ తెలిపారు.ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం ప్రారంభించిన ఉద్దేశ్యం నెరవేరుతోందని, సాధించిన పురోగతిపై సంతోషం వ్యక్తం చేశారు.

ప్రతి రోజూ ఒక గంట సమయం కేటాయిస్తూ పఠన నైపుణ్యాల పెంపుకు ఈ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి మరింత ఉత్సాహంతో కార్యక్రమాన్ని కొనసాగించి ఇండిపెండెన్స్ డే నాటికి 100 శాతం పఠన నైపుణ్యాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు.

వాక్యాలు చదవడమే కాకుండా ప్రవాహంగా చదవడం అర్థం చేసుకోవడం కూడా సమానంగా ముఖ్యమని అన్నారు. 3వ తరగతికి నిమిషానికి 30 పదాలు 4వ తరగతికి 40 పదాలు 5వ తరగతికి 50 పదాలు చదవగలిగే లక్ష్యాలను సాధించాలని సూచించారు. చదివిన విషయాన్ని అర్థం చేసుకునే సామర్థ్యం కూడా పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేకంగా రూపొందిం చిన టిఎల్ఎం చాలా ఉపయోగకరంగా ఉందని ముదిగొండలో నిర్వహించిన టిఎల్ఎం మేళా పోటీలు ప్రశంసనీయమని తెలిపారు.బడి బాట కార్యక్రమంలో "ఎవ్రీ చైల్డ్ రీడ్స్" వీడియోలను ప్రదర్శించి ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు సంఖ్యను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమం కలెక్టర్గా తనకు అత్యంత సంతృప్తి ఇచ్చిందని ఒకసారి పిల్లలు చదవడం ప్రారంభిస్తే వారికి ఇక ఎలాంటి అడ్డంకి ఉండదని తెలిపారు. ఆనతరం ప్రతిభ కనబడిన విద్యార్థులకు బహుమతులు మెమెంటో ప్రశంస ప్రతాలను కలెక్టర్ బహుకరించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గోల్డెన్ అవర్‌తో ప్రాణ రక్షణ

మొదటి పేజీ తరువాయి..

ఈ కార్యక్రమానికి డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు భయపడి అక్కడి నుంచి వెళ్లిపోకుండా, బాధితులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రమాదం జరిగిన వెంటనే 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి, దగ్గరలోని ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల్లో "గోల్డెన్ అవర్ ఎంతో కీలకమని, ఆ సమయంలో సరైన చికిత్స అందితే ప్రాణాలను కాపాడే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల సమయంలో "గోల్డెన్ అవర్" అత్యంత ప్రాముఖ్యత కలిగిన సమయమని తెలిపారు. ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే ఒక ప్రాణాన్ని కాపాడవచ్చని అన్నారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తులకు తక్షణమే సహాయం అందించి, అవసరమైతే సీపీఆర్ చేయడం ద్వారా వారి ప్రాణాలను నిలబెట్టవచ్చని వివరించారు.

ప్రతి ఒక్కరూ ప్రాథమిక చికిత్స గురించి అవగాహన కలిగి ఉండటం అవసరమని పేర్కొన్నారు. అదే విధంగా పాఠశాల బస్సుల భద్రతపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. అంతకుముందు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న క్షతగాత్రులను గోల్డెన్ అవర్ లో సీపీఆర్ చేసే విధానాన్ని వైద్యాధికారులు రవి కృష్ణ, సరిత, అలాగే 108 సేవలపై 108 ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ రాము, అదే విధంగా రాహవీర్ పథకం, పీఎం రాహత్ పథకాలపై ఐఆర్ఏడీ డీఎం (ఎన్ఐసి) టీ. శివ ప్రసాద్ డ్రైవర్లకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి, పూర్తి అవగాహన కల్పించారు.అనంతరం లారీ, ఆటో అసోసియేషన్ సభ్యులు, పాఠశాల బస్, ఆటో, లారీ డ్రైవర్లకు లైసెన్స్ లను అందించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ పండరి చేతన్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి మల్లిఖార్జున రావు, ఆర్టీఏ మెంబర్ అభిగౌడ్, వైద్యాధికారులు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, ఆటో, లారీ, బస్ డ్రైవర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత సామాజిక బాధ్యత

మొదటి పేజీ తరువాయి..

సంబంధం లేదన్నారు.ఫోర్ వీలర్ వాహనాల్లో ప్రయాణించే అందరూ సీట్ బెల్ట్ ధరించాలి. సీట్ బెల్ట్ పెట్టుకుంటేనే ప్రమాద సమయంలో ఎయిర్ బ్యాగులు తెరుచుకుంటాయని, ప్రయాణికులు వాహనం వెలుపల పడకుండా రక్షణ లభిస్తుందని వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, ఓవర్ కాన్ఫిడెన్స్‌తో డ్రైవింగ్ చేయడం వంటి కారణాల వల్ల ఎన్నో కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయి వీధిన పడుతున్నాయని ఉదాహరణలతో వివరించారు.ఈ కార్యక్రమంలో అరైవ్ - అలైవ్ కి సంబందించిన స్కై బెలూన్, పోస్టర్ మరియు అరైవ్ - అలైవ్ పాట సీడీని ఆవిష్కరించారు. హెల్మెట్ పంపిణి చేసారు. కరీంనగర్ పోలీసుల తరుపున ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేసారు.జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలనా - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అరైవ్-అలైవ్ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా చాలా విజయ వంతంగా కొనసాగుతుందన్నారు.కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ అరైవ్ - అలైవ్ కార్యక్రమం అనేది తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి.శివధర్ రెడ్డి మానస




పుత్రిక అన్నారు. గత డిసెంబర్ నెలలో ప్రారంభమైన ఈ కార్యక్రమం జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలో మూడు దశల్లో విజయవంతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కేవలం కరీంనగర్ లో ఇప్పటివరకు 600 వరకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్విని, డి.ఎం. హెచ్.ఓ వెంకటరమణ, ఎంవిఐ చక్రవర్తి, ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, అడిషనల్ డీసీపీ వెంకటరమణతో పాటు ఇతర అధికారులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అజాగ్రత్త పయనం ప్రాణాలకు ముప్పు

మొదటి పేజీ తరువాయి..

రోడ్డు మీద అజాగ్రత్తగా ప్రయాణం చేస్తే ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని, ఓవర్ స్పీడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడం,సిట్ బెల్ట్ లేకుండా నిర్లక్ష్యంగా వాహనాలను నడపడంతో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని, దేశంలో 2023లో రోడ్డు ప్రమాదాలలో 4.5 లక్షల మంది మృత్యువాత పడ్డారని వివరించారు.ముఖ్యంగా యువత ఓవర్ స్పీడ్ తో వాహనాలను నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఓవర్ స్పీడ్ వెళ్లకుండా జాగ్రత్తగా వాహనం నడిపితే దాదాపు 50.శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. సెల్ ఫోన్ నడుపుతూ వాహనాలను డ్రైవింగ్ చేయరాదని,సీట్ బెల్ట్ ధరిస్తే ఆక్సిడెంట్ సమయంలో ప్రాణాలను నిలిచే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు వీటిని ఆచరణ చేస్తే చాలని వీటితోనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.ప్రయాణ సమయంలో ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ జాగ్రత్తగా ప్రమాద నివారణ చర్యలు తీసుకుంటే రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని తెలిపారు.ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉంటూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రాణాలను నిలుపుకోవాలని,ముఖ్యంగా డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్,రోడ్డు నియమ నిబందనలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రతి ఒక్కరూ సూర్యాపేట జిల్లాకు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రాణాలకు కాపాడాలని సంకల్పం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

### భద్రంగా గమ్య స్థానాలకు చేరడమే అరైవ్ అలైవ్ లక్ష్యం

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

రోడ్డు ప్రయాణ సమయంలో భద్రతగా గమ్య స్థానాలకు చేరుకోవాడమే అరైవ్ -- అలైవ్ లక్ష్యమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. జిల్లాలో దాదాపు 200 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు, 3600 కిలో మీటర్ల మేరకు గ్రామీణ రోడ్లు విస్తరించి ఉన్నాయని,ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకునేలా సూర్యాపేట జిల్లాలో రోడ్డు భద్రతపై వివిధ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాలతో అనేక మంది చనిపోతున్నారని 2023 సంవత్సరంలో 257 మంది, 2024 లో 278 మంది, 2025లో 230మంది, 2026 ఏప్రిల్ వరకు 78 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించినట్లు తెలిపారు.ఈ క్రమంలో రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్ సేఫ్టీపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు.రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి కోల్పోతే కుటుంబం అంత రోడ్డు మీద పడుతుందని కావున రోడ్డు ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు.జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ రోడ్డు సేఫ్టీ కమిటీ, మండల స్థాయిలవ మండల రోడ్ స్టేఫ్టీ కమిటీ ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా 45 బ్లాక్ స్పాట్ లను గుర్తించి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. సీట్ బెల్ట్,హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయకూడదని గ్రామాలలో తీర్మానం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

### అరైవ్ - అలైవ్ అద్భుతమైన కార్యక్రమం

**- కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి**

జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాద గణాంకాలు పరిశీలిస్తే ఆవేదన కలుగుతుందని, అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత కార్యక్రమం అద్భుతమైనదని దీని ద్వారా ప్రజలు మరింత చైతన్యవంతం అవుతున్నారని కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి అన్నారు.ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర పోలీస్ శాఖ కు అభినందనలు తెలియజేస్తున్నారని తెలిపారు. అరైవ్ అలైవ్ అనేది ఒక పదం కాదు ఇది ఒక మహా ఉద్యమం అన్నారు.వాహనదారులు ప్రజలు యువత ప్రతి ఒక్కరూ ప్రయాణ సమయంలో రహదారి నియమాలు పాటించాలని పోలీసు వారి సూచనలు పాటించాలని ట్రాఫిక్ నియమయ నిబంధనలు పాటించాలని కోరారు. ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని ప్రమాదం మరణాలను నివారించవచ్చని తెలిపారు. ప్రమాద సంఘటనలు జరిగినప్పుడు అక్కడ ఉన్న ప్రజలు స్పందించి క్షతగాత్రులకు సహకారాలు అందించాలని త్వరితగతిన ఆసుపత్రులకు తరలించాలని తెలిపారు.

### రోడ్డు భద్రతపై విస్తృత కార్యక్రమాలు : ఎస్పీ కె. నరసింహ

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు రోడ్డు భద్రత నియమాల పట్ల విస్తృత అవగాహన కల్పిస్తున్నామని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు.అరైవ్ అలైవ్ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేస్తూ ముందుకు పోతున్నామన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం నాలుగు లక్షల పైగా రోడ్డు ప్రమాదాల సంభవిస్తున్నాయని, సూర్యాపేట జిల్లాలో గత సంవత్సరం 600 పైగా రోడ్డు ప్రమాదాలు సంభవించగా 230 మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు.రోడ్డు ప్రమాద సమయంలో ప్రమాదాలు సంభవించకుండా ప్రతి ఒక్కరు సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా పోలీస్ శాఖ కృషి చేస్తుందని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను నివారించడం సాధ్యమైతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రమాద సంఘటనలో బాధితులకు సహాయ సహకారాలు అందించాలని అలాంటివారిని రహదారి హీరోగా గుర్తించి ప్రోత్సాహం అందించడం జరుగుతుందన్నారు.

రోడ్డు భద్రతపై గ్రామాలు, మహిళా సంఘాలు తీర్మాన పత్రాలను అధికారులు అందించారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల ద్వారా గ్రామాలలో ప్రజలు,మహిళా సంఘాలు చైతన్యవంతం అవుతున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ గ్రామాల సర్పంచులు వివిధ గ్రామాలకు చెందిన మహిళా సంఘాలు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా వాహనాలు నడుపుతామని, మా కుటుంబ సభ్యులు, మా గ్రామ ప్రజలు హెల్మెట్ సీట్ బెల్ట్ దరిస్తారని తీర్మానాలు చేసి తీర్మాన పత్రాలను జిల్లా అధికారులకు అందించారు.

### రోడ్డు ప్రమాద ఘటనలో సహాయ సహకారాలు అందించిన వ్యక్తికి సన్మానం

జిల్లాలోని చివ్వెంల మండల పరిధి జాతీయ రహదారి 65 ఏచర్ల ముత్యాలమ్మ గుడి వద్ద ఏసీ డీసీఎం,టాటా ఏసీ రోడ్డు ప్రమాదం సంభవించగా సంఘటనలు క్షతగాత్రులకు సహాయ సహకారాలు అందించి 108 కి, పోలీసు వారికి వేగంగా సమాచారం అందించిన వల్లభాపురం గ్రామానికి చెందిన రవీందర్ అనే వ్యక్తిని ఈ సందర్భంగా అధికారులు సన్మానించారు. రోడ్డు ప్రమాద సంఘటనల్లో స్పందించి సహకారాలు అందించే వారిని రహదారి హీరోగా కీర్తించడం జరుగుతుంది.

ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన భూలోకం, యమలోకం అనే నాటక ప్రదర్శన ఆకట్టుకున్నది. రోడ్డు ప్రమాదాలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఈ నాటక ప్రదర్శన నందు వివరించారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా కార్యక్రమం గురించి నాటక ప్రదర్శన ద్వారా వివరించారు.హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన మద్యం మత్తులో వాహనాలు నడిపిన జరిగే ప్రాణప్రాయం గురించి ప్రదర్శనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జైళ్ల శాఖ డిఐజి శ్రీనివాస రావు,అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి,ఆర్టీసీ డిఎం ఊటుకూరి సునీత,ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి,గ్రంథాలయ సంస్థ చైర్మన్,సూర్యాపేట కోదాడ తిరుమలగిరి నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు మున్సిపల్ కమిషనర్లు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY

శనివారం । 18 । ఏప్రిల్ । 2026



## మాణిక్‌గూడ గ్రామ సంరక్షణకు చర్యలు

### జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** మండలంలోని కుమ్రం భీం ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా మాణిక్ గూడ గ్రామానికి పూర్తిస్థాయిలో రక్షణ కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె .హరిత అన్నారు. ఫిబ్రవరి నెలలో మాణిక్ గుడా గ్రామ సందర్శన సమయంలో జిల్లా కలెక్టర్ దృష్టికి గిరిజనులు పలు సమస్యలను తీసుకువెళ్లడంతో పాటు ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా తమ గ్రామానికి ఉందని వివరించారు. స్పందించిన కలెక్టర్ నివేదికలు తయారు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించడంతో రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి చర్యలు చేపట్టారు. దాదాపు 46 లక్షల రూపాయలతో రక్షణ గోడకు శుక్రవారం కలెక్టర్ ఎమ్మెల్యే కోవలక్ష్మితో కలిసి భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టు ద్వారా గ్రామానికి ఎలాంటి నష్టం జరగకుండా శాశ్వత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముంపు ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ జిల్లా యంత్రాంగం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ గోడ పునర్నిర్మాణ పనుల ద్వారా గ్రామానికి తలెత్తుతున్న భూమి కోత సమస్య తీరడమే కాకుండా, భవిష్యత్తులో ప్రాజెక్టు ముంపు నుండి గ్రామస్తులకు పూర్తి రక్షణ లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ గుణవంతురావ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాజోళి మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

### దళారులను నమ్మి రైతులు నష్టపోవద్దు: అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

**గద్వాల,అక్షిత న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గంలోని రాజోళి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి, పంట నాణ్యతను పరిశీలించారు. మద్దతు ధరతోనే రైతుకు మేలు,అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు తాము కష్టపడి పండిం





చిన పంటను తక్కువ ధరకు దళారులకు అమ్ముకొని నష్టపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే రైతులు తమ పంటను విక్రయించుకోవాలని, తద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన కోరారు.రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది,ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో రైతు సోదరులు పాల్గొన్నారు.







## వైద్య సిబ్బంది సమయ పాలన పాటించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్: హరిత

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** వైద్య సిబ్బంది సమయ పాలన పాటించి వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ హరిత అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ మండలంలో అడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. సిబ్బంది హాజరు రిజిస్టరును పరిశీలించి ఆరోగ్య కార్యకర్తలు, గ్రామాలను సందర్శించి వడ గాలుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు వివరించారు. మందుల నిల్వల గదిని పరిశీలించారు. సరిపడా మందుల నిల్వలు ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు, అంగన్వాడి కార్యకర్తల వద్ద వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సూపర్ వైజర్లు ఆరోగ్య కార్యకర్తల, ఆశాల, పని తీరుపై పర్యవేక్షించాలన్నారు. ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన వారితో కలెక్టర్ ముచ్చటించారు. వడ దెబ్బ తగిలిన వారికి తక్షణ చికిత్సలు అందించేందుకు ఆసుపత్రిలో అవసరమైన మౌళిక వసతులు, మందులు సిద్ధం చేసుకోవాలన్నారు. ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే వారితో స్నేహ బావంతో వ్యవహరించాలన్నారు.

ఈ కార్యక్రమములో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేరం చేస్తే శిక్ష తప్పదు: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల, అక్షితబ్యూరో:** ఈ సంవత్సరం 20 కేసుల్లో నిందితులుగా ఉన్న 36 మందికి జైలు శిక్షలు. నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన పిపి లను అభినందించి ప్రశంసాపత్రాలు అందజేసిన ఎస్పీ

కోర్టు కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేలా చేయడం, శిక్షల శాతాన్ని పెంచడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకు రావచ్చని జిల్లా ఎస్పీ సూచించారు. ఈరోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కోర్టు కేసులకు సంబంధించిన కేసుల్లో నిందితులకు శిక్షల పడేలా కృషి చేసిన పీపీలు రామకృష్ణరావు, ప్రణయ్,రాజేష్ లను అభినందించి శాలువతో సత్కరించి ప్రశంస పత్రాలను అందజేశారు.





ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నిందితులకు శిక్షపడుటలో పోలీసులతో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల కీలక పాత్రని, పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సమన్వయంతో నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడే విధంగా కృషి చేయాలని సూచించారు. ప్రధాన కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు పడేలా కృషి చేసి శిక్షల శాతం పెరిగేలా పని చేయటం అభినందనియం అన్నారు. పోలీస్ ఆదికారులు న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. పోక్సో, హత్య కేసులను ప్రధానమైనవిగా భావించి ముందుకు సాగాలని సూచించారు. గడిచిన రెండు నెలల్లో 20 కేసుల్లో నిందితులుగా ఉన్న 36 మందికి జైలు శిక్షలు కోర్ట్ ద్వారా విధించడం జరిగిందని తెలిపారు.

## దళితరత్న అవార్డును అందుకున్న ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులకు ఘన సన్మానం

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** నవ భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హైదరాబాదులోని రవీంద్ర భారతిలో నిర్వహించిన జయంతోత్సవ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్ మరియు కమిషనర్ కార్యాలయ అధికారులు కార్యాలయ సిబ్బంది అందరి సమక్షంలో గౌరవప్రదంగా ప్రతిష్టాత్మకమైన దళితరత్న అవార్డును అందుకున్న సత్తుపల్లి డివిజన్ ఏఎస్డిడివో మెట్టు వీరన్న ని జిల్లా కార్యాలయంలో శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించి అభినందించి శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ డైరెక్టర్ గుడికందుల జ్యోతి ఈ కార్యక్రమంలో ఖమ్మం ఏఎస్డిడివో అబ్దుల్ రవూఫ్ మధిర ఏఎస్డిడివో గోపీచంద్ నాయక్ ఖమ్మం ఏబిసిడివో వెంగళరావు నాయక్ మధిర ఏబిసిడివో గ్రేసమ్మ సీనియర్ వార్డెన్ కొత్తా వెంకటేశ్వర్లు గ వినోద దామ్మల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి పిలిచి మాజీ ఎంపీటీసీ చేత ప్రారంభం...

### పీఏసీఎస్ అధికారుల అత్యుత్సాహం

### అధికారులపై సర్పంచ్ రేణుక ఫిర్యాదు

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో గ్రామ మహిళా సర్పంచ్ కు ఘోర అవమానం జరిగింది. గురువారం సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రానికి రావాలని సీఈవో సిరాజుద్దీన్ ఆహ్వానించి, అనంతరం మాజీ ఎంపీటీసీ దండు నరసింహా చేత ప్రారంభం చేయించడంతో సర్పంచ్‌కు అవమానం జరిగిందని పెద్దకొత్తపల్లి గ్రామ సర్పంచ్ బెట్టరి రేణుక నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై బాధ్యులైన పీఏసీఎస్ సీఈఓపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల ప్రత్యేక అధికారి రాజేశ్వరి, ఎంపీడీవో వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేశారు. ఇకముందు గ్రామాల్లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు గ్రామ సర్పంచ్‌లను గౌరవపూర్వకంగా ఆహ్వానించి నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే తనను అవమానపరిచిన వారిపై ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

ప్రభుత్వం నుండి ఎలాంటి ఉత్తర్వులు ఆదేశాలు రాకముందే



సొంతంగా తామే మార్కెట్ కమిటీ చైర్మన్ లంటూ చెప్పుకొని తిరుగుతూ హంగామా సృష్టిస్తున్న వారికి సహకరించడమేంటని చర్చ జరుగుతుంది.





# వీధి వ్యాపారులకు గొడుగుల పంపిణీ

**జగిత్యాల, అక్షితబ్యూరో:** జగిత్యాల పట్టణ భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో వీధి వ్యాపారులకు ఎండ చాలా ఉన్నందున ఉచిత గొడుగులు పంపిణీ చేశారు అలాగే ఈ నెలలో 2026 ఏప్రిల్ 24 నాడు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి ఆరాధనా మహోత్సవము పురస్కరించుకొని వీధులలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారికి ఎండ మరియు వర్షం నుండి రక్షణగా ఉపయోగపడేలా పెద్ద మరియు చిన్న గొడుగుల పంపిణీ మరియు తలటోపీల పంపిణీ చేయబడును అని తెలిపారు

సత్యసాయి సంస్థ కన్వీనర్ బట్టు రాజేందర్ మాట్లాడుతూ భక్తులందరి సహకారంతో ఇంత ఎండాకాలంలో రెక్కాడితే గాని డొక్కాడని వీధి వ్యాపారులకు ఈ గొడుగుల పంపిణీ సేవతో పాటు , అలాగే వివిధ దీనజన సేవలు నిర్వహిస్తామని ముఖ్యంగా రెండున్నర నెలల పాటు ఈ వేసవి కాలానికి ప్రతిరోజు మినరల్ వాటర్ పంపిణీ జరుగుతుందని అన్నారు మరియు చెప్పులు, తల టోపీలు బటర్ మిల్క్ వంటి తదితర వాటి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు ఇట్టి అన్ని సేవలకు సహకరిస్తున్న భక్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఈ సేవలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, లక్ష్మీనారాయణ, గుండ రాజశేఖర్, లక్ష్మీనారాయణ, సామ సునీల్, టి.నారాయణ్, మురళీధర్ రావు, ఎ.ప్రభు , గట్టు రాజేందర్, రాజశేఖర్ మరియు మహిళా సభ్యులు బట్టు శ్రీలత, గుండ అర్చన, రజిత,నాగరాణి,రవళి , కౌసల్య,లత తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులు పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల,అక్షిత న్యూస్:** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూమి అభివృద్ధిలో భాగంగా వెంచర్ల ఏర్పాటు కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హాజీపూర్ మండలం వేంపల్లి, మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ ప్రాంతాలలో వెంచర్ ఏర్పాటు కొరకు అందిన దరఖాస్తులకు సంబంధించి భూమిని హాజీపూర్ మండల తహసిల్దార్ పుష్పలత, పట్టణ ప్రణాళిక అధికారి సంపత్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగర అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వెంచర్ల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను సరిచూసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల్లో ప్రాణరక్షణకు 'గోల్డెన్ అవర్' కీలకం

**నాగర్‌కర్నూల్‌లో సీపీఆర్ అవగాహన కార్యక్రమం**

**ప్రాణరక్షణలో పోలీస్ పాత్ర కీలకం**

**జిల్లా కలెక్టర్ స్వయంగా సిపిఆర్ నిర్వహణ**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**




**నాగర్‌కర్నూల్,అక్షిత ప్రతినిధి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో రోడ్డు భద్రత, ప్రజల ప్రాణాల సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన"అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిపిఆర్ నిర్వహణపై జిల్లా కలెక్టర్ స్వయంగా సిపిఆర్ నిర్వహించి అవగాహన కల్పించారు.

రోడ్డు ప్రమాదాల సమయంలో తక్షణ స్పందన, గాయపడిన వారికి ప్రాణరక్షణ కల్పించే గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతతో పాటు సీపీఆర్ నిర్వహణపై జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి కుమార్ పోలీస్ అధికారులకు విస్తృతంగా శిక్షణ, అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ....., రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించడం, వెంటనే సహాయక చర్యలు చేపట్టడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రమాదం జరిగిన తొలి గంటను గోల్డెన్ అవర్ గా పరిగణిస్తారని, ఈ సమయంలో అందించే వైద్య సహాయం అత్యంత కీలకమని కలెక్టర్ వివరించారు.

ప్రమాద స్థలానికి చేరుకున్న వెంటనే బాధితుల పరిస్థితిని అంచనా వేయడం, అవసరమైన ప్రాథమిక వైద్య సహాయం అందించడం, అలాగే సీపీఆర్ నిర్వహణ ద్వారా గుండె ఆగిపోయిన వ్యక్తుల్లో ప్రాణం నిలుపుకునే అవకాశాలు పెరుగుతాయని ప్రతి పోలీస్ అధికారి ఈ నైపుణ్యాన్ని తప్పనిసరిగా నేర్చుకోవాలని, ఇది కేవలం విధి నిర్వహణకే కాకుండా సమాజ సేవలోనూ కీలకమని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.

రోడ్డు భద్రతా చర్యలు కేవలం నియమాలు అమలు చేయడానికే పరిమితం కాకుండా, ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఉండాలని, ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు ట్రాఫిక్ నియమాలపై విస్తృత ప్రచారం చేయాలని, వాహనదారుల్లో బాధ్యతాయుత ప్రవర్తనను పెంపొందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు.

ఈ సందర్భంగా నిపుణుల ఆధ్వర్యంలో సీపీఆర్ నిర్వహణ విధానాన్ని ప్రాక్టికల్‌గా ప్రదర్శించారు. అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, బాధితుడిని ఎలా ఉంచాలి, ఛాతీపై ఒత్తిడి ఎలా ఇవ్వాలి వంటి అంశాలను వివరంగా చూపించారు. పోలీస్ అధికారులు కూడా ప్రత్యక్షంగా పాల్గొని సీపీఆర్ పద్ధతులను అభ్యసించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి నాయక్,జిల్లా పోలీస్ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీకేఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# దోస్త్ ద్వారా చేరండి

**విద్యార్థులకు ప్రిన్సిపల్ పిలుపు**

**వరంగల్, అక్షిత బ్యూరో:** డిగ్రీ అడ్మిషన్ల కోసం విద్యార్థులు తప్పనిసరిగా చందకాంతయ్య మెమోరియల్ (సీకేఎం) ప్రభుత్వ ఆర్ట్స్ ౘ సైన్స్ కళాశాలను ఎంపిక చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ధర్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆన్లైన్ దోస్త్ ద్వారా అడ్మిషన్లు జరుగుతున్నం దున, మొదటి ప్రాధాన్యతగా సీకేఎం కళాశాలను ఎంపిక చేయాలని




సూచించారు. డిగ్రీ విద్యను ఉద్యోగాలతో అనుసంధానం చేస్తూ సీకేఎం ప్రభుత్వ కళాశాలలో ఈ ఏడాది నుండి ప్రత్యేకమైన ఇండస్ట్రీ ఫ్రెండ్లీ కోర్సులు ప్రారంభమయ్యాయనీ. ఈ కోర్సుల్లో విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచే పరిశ్రమలతో అనుసంధానం కలిగి ఉండే విధంగా రూపొందించారు. ఫస్ట్ ఇయర్‌లో ఒక నెల, సెకండ్ ఇయర్‌లో రెండు నెలలు, ఫైనల్ ఇయర్ మొత్తం ఇండస్ట్రీలో శిక్షణ పొందే విధంగా పాఠ్య ప్రణాళిక రూపొందించబడిందన్నారు.

దీంతో విద్యార్థులు చదువుతో పాటు అనుభవాన్ని కూడా సంపాదించి, కోర్సు పూర్తయ్యే సమయానికి ఉద్యోగానికి సిద్ధంగా మారే అవకాశముంది. అదనంగా, శిక్షణ సమయంలో స్టైపెండ్ కూడా పొందే అవకాశం ఉందని ప్రిన్సిపల్ తెలిపారు.

ప్రభుత్వం ఈ కొత్త కోర్సులను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు కట్టుబడి ఉందని, ఈ ఏడాది సుమారు 18,000 మంది విద్యార్థులను ఈ కోర్సుల్లో చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డి కూడా ఈ కోర్సుల ప్రాముఖ్యతను ఇటీవల వివరించినట్లు చెప్పారు.

సీకేఎం కళాశాలలో 25కి పైగా కంప్యూటర్ ల్యాబ్స్, ఆధునిక కెమిస్ట్రీల్యాబ్స్, రీసెర్చ్ ఫెసిలిటీస్, జువాలజీ మ్యూజియం, బోటనీ ల్యాబ్స్ వంటి సదుపాయాలు ఉన్నాయి. అంతేకాకుండా డిగ్రీతో పాటు పీజీ కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయి. గతంలో యూనివర్సిటీ స్థాయిలో అనేక ర్యాంకులు సాధించిన ఘనత ఈ కళాశాలకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ అనిల్,కెప్టెన్ డా,సతీష్, కళాశాల సూపరింటెండెంట్ శ్రీనివాస్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఉపాధిహామీ కూలీలకు మజ్జిగ, లస్సి ప్యాకేట్లు అందజేసిన...

**-గ్రామ సర్పంచ్ పి. వినోద్ కుమార్**

**-పంచాయతీ సెక్రటరీ సుభావతి**

**గద్వాల అక్షిత న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండల్ ఎల్కూర్ గ్రామంలో పా ల్వాయి రోడ్డుకు జరుగుతున్న ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ వారు పంచాయతీ సెక్రటరీ తో కలిసి



పరిశీలన చేయడం జరిగింది. అలాగే కూలీలకు ఎండలు ఎక్కువ ఉన్నందువల్లన వడ దెబ్బ తగిలే అవకాశం ఉన్నందువల్ల తగు జాగ్రత్తలు పాటిస్తూ పని చేయాలనీ పలు చూచనలు చేసి కూలీలకు మజ్జిగ, లస్సి ప్యాకేట్లు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్ర మంలో 3వ వార్డు మెంబెర్ సోమసుందర్, ఫీల్డ్ అసిస్టెంట్ బీసన్న, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



## మహబూబ్ నగర్ కార్పొరేషన్‌కి
# అభివృద్ధికి సహకరించాలి

**డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి**

మహబూబ్ నగర్,అక్షిత న్యూస్: 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 18వ డివిజన్ లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ భాగంగా వార్డ్ సభలో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం హామీలు. ఉచిత బస్, 200 యూనిట్స్ ఉచిత విద్యుత్, రేషన్ కార్డ్స్, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్య శ్రీ , వంటి పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారులకు అందిస్తుంది అని తెలిపారు. 99 రోజుల కార్యాచరణ



ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అయి మహబూబ్ నగర్ కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించలి అని కోరారు అనంతరం ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ రాజన్న ,వార్డ్ ప్రెసిడెంట్ చిట్టెమ్మ జ్యోతి,జంగాల విజయ్, జాజి మొగ్గనర్సింహులు, కొయ్యనగర్ రాఘవ యాదవ్,శేఖర్ యాదవ్, రాములు యాదవ్, క్రాంతి, ప్రసాద్, జంగాల మహేష్, మైత్రి యాదయ్య వార్డ్ ప్రతినిధులు, మహిళా సంఘాలు,వివిధ పార్టీల నాయకులు, సంఘ నాయకులు, వార్డ్ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## మహిళా రిజర్వేషన్ బిల్లు పేరుతో
# బీసీ మహిళలకు అన్యాయం

**బీసీ కులాల ఐక్య వేదిక కన్వీనర్ గౌనికాడి రాములు యాదవ్**

వనపర్తి అక్షిత ప్రతినిధి: దేశంలో సగానికి పైగా జనాభా ఉన్న బీసీ వర్గాలను పట్టించుకోకుండా, మహిళా రిజర్వేషన్ బిల్లు పేరుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువస్తున్న నిర్ణయాలను బీసీ కులాల ఐక్య వేదిక కన్వీనర్ గౌనికాడి రాములు యాదవ్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం వనపర్తి జిల్లా కొత్తకోటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోకసభ ప్రత్యేక సమావేశంలో 131వ రాజ్యాంగ సవరణగా తీసుకువస్తున్న మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు ప్రత్యేకంగా రిజర్వేషన్లు కల్పించకపోవడం అనేది అన్యాయమని ఆయన పేర్కొన్నారు. ఇది బీసీ మహిళలను రాజకీయ అధికారానికి దూరం చేసే కుట్రగా ఆయన అభివర్ణించారు. దేశంలో పెద్ద సంఖ్యలో ఉన్న బీసీ వర్గాల హక్కులను



పరిరక్షించకుండా, వారికి తగిన ప్రాతినిధ్యం ఇవ్వకుండా ఇలాంటి బిల్లులు తీసుకురావడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన అన్నారు. మహిళా రిజర్వేషన్ అమలు చేయాలంటే, అందులో బీసీ మహిళలకు కూడా తగిన వాటా కల్పించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. అలాగే, బీసీ మహిళల ప్రతినిధ్యాన్ని శాసనసభలో పెంచాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఇప్పటికే అవకాశాలు పొందిన వర్గాలకే మరింత ప్రాధాన్యత ఇవ్వడం సామాజిక న్యాయానికి విరుద్ధమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించేలా బిల్లులో మార్పులు చేయాలని, లేకపోతే బీసీ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్త గంగాధర్ ముదిరాజ్, విజయ్ కుమార్, శివ శంకర్, మహేష్, కురుమూర్తి, వినాయత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# మంజూరైన ప్రతి ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి: నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో పర్యటించి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలిం చి ,పనుల్లో ఆలస్యం లేకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, నిర్మాణ దశలో ఉన్న గృహాల నాణ్యత, వేగం, లబ్ధిదారుల అవసరాల తీరు తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు.

కలెక్టర్ ఇంటి నిర్మాణ పనులను స్వయంగా పరిశీలిస్తూ, పనుల



నాణ్యత ప్రమాణాలు ఎలా ఉన్నాయో తెలుసుకున్నారు. నిర్మాణంలో ఎక్కడైనా లోపాలు కనిపిస్తే తక్షణమే సరిచేయాలని, భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ముఖ్యంగా గృహనిర్మాణ పథకాల ద్వారా అర్హులైన పేదలకు సొంత ఇల్లు కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రతి లబ్ధిదారుడికి నాణ్యమైన గృహం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు త్వరగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటివరకు పూర్తి చేసిన ఇళ్ల సంఖ్య, నిర్మాణంలో ఉన్న ఇళ్లు, ఇంకా ప్రారంభం కాని ఇళ్ల



వివరాలను సమీక్షించి, పనులు నెమ్మదిగా ఉన్న చోట వేగం పెంచాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, లబ్ధిదారులతో నిరంతరం సంప్రదింపులు జరిపి పనులను సమయానికి పూర్తి చేయాలని, పనుల పర్యవేక్షణను కట్టుదిట్టంగా నిర్వహించాలని, ప్రతి దశలో బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.

అలాగే, పనుల పురోగతిపై మున్సిపల్ స్థాయిలో నిరంతర పర్యవేక్షణ వ్యవస్థ ఉండాలని, ప్రతి దశలో రికార్డులు సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సిబ్బంది మధ్య సమన్వయం లోపించకుండా అన్ని శాఖలు కలిసి పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులు సాగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, హౌసింగ్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు చేయాలి

**జిపిఓల సంఘం రాష్ట్ర అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి విజయ్**

అచంపేట్, అక్షిత ప్రతినిధి: ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి దీర్ఘకాలికంగా పెండింగ్లో డిమాండ్ల సాధనలో భాగంగా శుక్రవారం తెలంగాణ ఎంప్లాయిస్, టీచర్స్ & పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బల్మూర్ మండల కేంద్రంలో తాసిల్దార్, కె. రామకృష్ణ కి మధ్యాహ్న భోజన విరామ సమయంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల, డివిజన్ కేంద్రాలలో వినతి పత్రాలు అందజేయాలని పిలుపునివ్వడంతో శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా మండల, డివిజన్ కేంద్రాల్లో జేఏసీ ప్రతినిధులు వినతిపత్రాలను అందించడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలనే లక్ష్యంతోనే జేఏసీ ఆధ్వర్యంలో ఈ కార్యాచరణకు పూనుకున్నామన్నాము. గతంలో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లిన అనేక సమస్యలలో కొన్నింటిని పరిష్కరించినప్పటికీ, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ప్రభుత్వం ప్రధానంగా జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు చేయాలి. రిటైర్డ్ ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయడం తో పాటు హెల్త్ కార్డులను తక్షణమే అమలు చేయాలి. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలని, 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ ఇచ్చి ఆ తర్వాత నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలి. పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను కూడా విడుదల చేయాలి. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించడంతో పాటు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత



కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో జిపిఓల సంఘం రాష్ట్ర అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి విద్యలో అగ్రస్థానం - కాగజ్‌నగర్ కళాశాల ఘనత

ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి: కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కాగజ్‌నగర్ విద్యార్థులు ఈ ఏడాది అద్భుతమైన విద్యా ఫలితాలు సాధించి జిల్లా స్థాయిలో విశిష్ట స్థానాన్ని సంపాదించారు. ముఖ్యంగా వృత్తి విద్యా విభాగంలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలతో పాటు జిల్లాకు కూడా మంచి పేరు తెచ్చారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎం. శృతి కళాశాల మరియు జిల్లా ప్రథమ స్థానాన్ని సాధించగా, మొదటి సంవత్సరం విద్యార్థిని సనఫ్ జరీన్ కూడా అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా ప్రథమ స్థానం పొందింది.




ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సి. హెచ్. కల్యాణి ఈ ఇద్దరు విద్యార్థినులను సన్మానించి, శాలువా కప్పి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ, ఈ ప్రతిభావంతులైన విద్యార్థినులు మన జిల్లాకు గర్వకారణమని, వారి విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. లెక్చరర్ సయ్యదా ఫిర్దౌస్ ఫాతిమా కూడా ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థినులకు అభినందనలు తెలిపారు. కృషి, పట్టుదల మరియు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయం సాధ్యమైందని చెప్పారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు ఇదే విధంగా మరిన్ని విజయాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నిబంధనలు పాటిస్తేనే సురక్షితంగా ఇంటికి చేరవచ్చు

**- మంచిర్యాల డీసీపీ భాస్కర్**





**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించినప్పుడే ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఇంటికి చేరవచ్చని మంచిర్యాల డీసీపీ భాస్కర్ పేర్కొన్నారు. మందమర్రి టోల్ ప్లాజా వద్ద రోడ్డు భద్రత, ప్రాణాలను కాపాడే గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అరైవ్ అలైవ్ కార్యక్రమ షెడ్యూల్‌లో భాగంగా శుక్రవారం మందమర్రి టోల్ ప్లాజా వద్ద రోడ్డు భద్రత, గోల్డెన్ అవర్ సీపీఆర్‌పై ప్రత్యేక శిక్షణ, అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, వైద్య నిపుణులు ముఖ్య అతిథులుగా హాజరై రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల బాధ్యతపై కీలక సూచనలు చేశారు.వైద్య నిపుణులు సీపీఆర్ చేసే విధానాన్ని ప్రాక్టికల్‌గా ప్రదర్శించి డ్రైవర్లు, ప్రజలకు శిక్షణ అందించారు. ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన అత్యవసర చర్యలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీసీపీ భాస్కర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి గోల్డెన్ అవర్ ఎంతో కీలకమని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే మొదటి గంటలో సరైన వైద్య సహాయం అందితే ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని వివరించారు. డ్రైవర్లు, ప్రయాణికులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రమాదం జరిగినప్పుడు బాధితులను వెంటనే సమీప ఆసుపత్రికి తరలించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. గుండె ఆగిపోయినప్పుడు, శ్వాస ఆగినప్పుడు వెంటనే సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు యమధర్మరాజు, చిత్రగుప్తుడి వేషధారణలో ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే ఎదురయ్యే ప్రమాదాలు, ప్రాణనష్టం గురించి వినూత్నంగా వివరించారు. ఈ సందర్భంగా డీసీపీ భాస్కర్ చేతుల మీదుగా రోడ్ సైడ్ షాప్ కీపర్లు, డ్రైవర్లకు ఫస్ట్ ఎయిడ్ కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పర్స రమేష్, సర్కిల్ ఎస్ఐలు ఆంజనేయులు, గంగారం శ్రీధర్, నరేష్, డాక్టర్ సిద్ధార్థ, శైలేష్ తదితరులు పాల్గొన్నారు.



## “లింగాల మండల తాసిల్దార్‌కి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల తరపున డిమాండ్ల సాధనకు మెమరండం సమర్పించడం

**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** లింగాల మండల ఎమ్మార్వోకి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల తరపున డిమాండ్ల సాధనకు మెమరండం సమర్పించడం జరిగింది.డిమాండ్లు ,పిఆర్సి వెంటనే ప్రకటించడం పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల ,సిపిఎస్ రద్దు ఓపిఎస్ అమలు

. తక్షణమే హెల్త్ కార్డుల జారీపై డిమాండ్ల సాధనకు ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ డిమాండ్లను పరిష్కారం చేయాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి పి ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పూజారి పురుషోత్తం లింగాల మండల ప్రెసిడెంట్ వై పాండు గౌడ్ , మండల ప్రధాన కార్యదర్శి ఆర్ శివప్రసాద్ , యుటిఎఫ్ లింగాల మండల ప్రధాన కార్యదర్శి బాలు అజయ్ కొండయ్య ,శంకరయ్య ఇందిరమ్మ హరికృష్ణ, పాండురంగంగారు, అనిల్ , కార్తీక్ , ఎల్ల గౌడ్ , అభి గారు, మహేష్ , అనిల్ ఖదీర్ పాషా , మల్లికార్జున్ యోగేష్ మండల పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ తేజస్వి సూర్య పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**



**కరీంనగర్, అక్షిత బ్యూరో:** ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితంగా, రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర విభజన గురించి భారత పార్లమెంటు సాక్షిగా పాకిస్తాన్ తో పోల్చిన భారతీయ జనతా పార్టీ పార్లమెంటు సభ్యుడు తేజస్వి సూర్య పార్లమెంటు సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.పార్లమెంట్ సాక్షిగా ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్ర ప్రజలను అవమానించారని,సూర్య మాట్లాడుతున్న సందర్భంగా పార్లమెంటులో ఉన్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీలు ఆయన ప్రసంగాన్ని అడ్డుకోకపోవడం సిగ్గుచేటని, రాష్ట్రం కోసం ఆనాడు బిజెపి పోరాడిన విషయాన్ని మరిచిపోయారా అని, ఉద్యమకారులుగా పేరు ప్రఖ్యాతలు సంపాదించిన రఘునందన్ రావు, ఈటల రాజేందర్,బండి సంజయ్ కుమార్,కొండా విశ్వేశ్వర్ రెడ్డి లాంటి వారు ఆయన వ్యాఖ్యలపై తక్షణమే స్పందించకపోవడం దారుణమన్నారు. తెలంగాణ ప్రాంతం అంటేనే పోరాటాల గడ్డ అని, నిజాం నవాబులను ఎదిరించి, ఈ ప్రాంతాన్ని దేశంలో విలీనం చేసిన చరిత్ర ఈ ప్రాంతానికి ఉందని, చరిత్ర తెలియకుండా దాన్ని వక్రీకరించి బిజెపి నేతలు పబ్బం గడుపుకుంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, వేలాదిమంది విద్యార్థులు యువకులు, ప్రజలు రాష్ట్రం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆత్మ బలిదానాలు చేసుకొని,భారత రాజ్యాంగాన్ని అనుసరించి,రాష్ట్ర ఏర్పాటు బిల్లును ఆమోదింప చేసుకొని, రాష్ట్రాన్ని సాధించుకొని 16 సంవత్సరాలు అవుతున్నప్పటికీ తెలంగాణపై ఇంకా విషం చిమ్ముతున్న బిజెపి నేతలను రాష్ట్ర ప్రజలు ఉపేక్షించకూడదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై చులకన చేసి మాట్లాడితే రాష్ట్ర ప్రజలు చూస్తూ ఊరుకోరని బిజెపిని రాష్ట్రంలో తరిమికొట్టక తప్పదని, తక్షణమే బిజెపి ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను ఉపసంహరించుకొని రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని, పార్లమెంట్ స్పీకర్ ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించి సూర్య పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలని పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# వెల్జాల్ చలివేంద్రం దగ్గర రాగి అంబలి పంపిణి

**రాగి అంబలి పంపిణీ చేసిన ఎంఏ అజీజ్ గ్రామ మాజీ ఉపసర్పంచ్**

**-మానవసేవ యే మాధవసేవ అంటూ ఎంఏ అజీజ్ కాంగ్రెస్ నాయకుడి ఆధ్వర్యంలో రాగి అంబలి పంపిణి**

**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:**

తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం దగ్గర తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ అజిత్ ఆధ్వర్యంలో వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు




వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ....

వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహార్తిని తీర్చడానికి మంచి మనసు తో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజ్జిగా, అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు. గ్రామంలో గెలిచిన ఓడిన ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సి వెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బి నర్సింలు, మాజీ సర్పంచ్ టి సత్యనారాయణ గౌడ్, ఎస్ విజయ్ కుమార్ ఎండి యూసుఫ్, గ్రామయువకులు సిహెచ్ రాము, ఏ.అంజి, ఆఫ్తాబ్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్దేశిత గడువుల్లోనే కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి, సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుత అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బందులు కలుగకుండా కేంద్రాల వద్ద టెంట్లు, త్రాగునీరు, విశ్రాంతి సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు.

అలాగే, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయాలు లేకుండా తగినన్ని గన్నీ సంచులు, తూకపు యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రభుత్వం అందించిన చెక్‌లిస్ట్ ప్రకారం అన్ని సామాగ్రి సమగ్రంగా ఉందో లేదో పరిశీలించి, పరికరాలు సక్రమంగా పనిచేసేలా ముందస్తు తనిఖీలు చేయాలని సూచించారు.

ప్రతి కొనుగోలు కేంద్రంలో నిబంధనలకు అనుగుణంగా రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని, ధాన్యం స్వీకరణలో పారదర్శకత పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, పౌర సరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, మార్క్‌ఫెడ్ ప్రతినిధులు మహేష్, మిలర్స్ అసోసియేషన్ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రబీ సీజన్‌కు వరి కొనుగోలు ఏర్పాట్లు పక్కాగా చేయాలి

**వరి కొనుగోలులో ఎక్కడైనా అధికారులు అలసత్వం ప్రదర్శించినా, నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవు,**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని ఐ.డీ.ఓ.సీ భవనంలో సన్నాహక, వరి కొనుగోళ్లపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి, రాబోయే రబీ 2025–26 సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా సహకార అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా మార్కెటింగ్, రవాణా, లీగల్ మెట్రాలజీ అధికారులు, డీసీఓల సీఈఓలు, డీఆర్‌డీఓల ఏపీఎంలు, మండల వ్యవసాయ అధికారులు, వరి మరియు గన్నీ రవాణా కాంట్రాక్టర్లు, ఏఎంసీ కార్యదర్శులు, సివిల్ సప్లైస్ అధికారులు, బాయిల్డ్ మరియు రా రైస్ మిల్లుల ప్రతినిధులతో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ అమరేందర్, ఉన్నతాధికారులతో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ విస్తృతంగా సమీక్ష నిర్వహించారు.

నాగర్ కర్నూల్ జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించడం, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై సమగ్రంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.. ధాన్యం సేకరణ గరిష్ట స్థాయికి చేరుకున్న నేపథ్యంలో, నిల్వల వద్ద ఆలస్యం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అవసరమని, నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా రబి సీజన్లో 1,87418 ఎకరాల్లో దాదాపుగా 1 లక్ష 20 వేల మంది రైతుల నుండి 4 లక్షల 44033 మెట్రిక్ టన్నుల వరి దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారని రైతులు తమ పంటకు న్యాయమైన ధర పొందేలా ప్రభుత్వం చేపట్టిన వరి కొనుగోలు కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. వరికి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పించిన సాధారణ రకం 2,369/క్వింటాల్, ఏ–గ్రేడ్ రకం 2,389/క్వింటాల్ మద్దతు ధర ప్రకారం రైతులకు అందించాలని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అదనంగా క్వింటాలుకు 500 రూపాయలు చొప్పున రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

రవాణా ప్రక్రియను వేగవంతం చేసేందుకు జిల్లా పరిపాలన కఠిన నిర్ణయాలు తీసుకుంటుందని, కాంట్రాక్టర్లు నిర్దేశించిన సంఖ్యలో వాహనాలను అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ఉందని, కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉన్న ధాన్యాన్ని తక్షణమే రైస్ మిల్లులకు తరలించే విధంగా ట్రాన్స్పోర్ట్ వ్యవస్థను బలోపేతం చేయాలని, ప్రతి సెక్టార్‌కు సుమారు 25 ప్రత్యేక లారీలను ఏర్పాటు చేయాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లకు జిల్లా కలెక్టర్ స్పష్టమైన దిశానిర్దేశాలు జారీ చేశారు.

నిల్వ గిడ్డంగులు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండేలా చూడాలని, ధాన్యం నాణ్యత కాపాడే చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ధాన్యాన్ని స్వీకరించి సమయానికి మిల్లింగ్ పూర్తి చేయాలని, రైతులు తమ పంటను విక్రయించిన తర్వాత చెల్లింపులు ఆలస్యం కాకుండా ఉండటానికి రవాణా వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయాలని అన్నారు. ఈ క్రమంలో, వాహనాల కొరత కారణంగా ధాన్యం తరలింపులో జాప్యం జరిగితే సంబంధిత ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైన లారీలు ఏర్పాటు చేయడంలో విఫలమైతే, ఆయా కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చే అవకాశం ఉందని, రవణ పరంగా ఇబ్బందులు తలెత్తితే సస్పెన్షన్ చేస్తానని డీఎం సివిల్ సప్లై ను కలెక్టర్ హెచ్చరించారు.

కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, రైతులు కేంద్రాలకు వచ్చిన వెంటనే వారి ధాన్యాన్ని తక్షణమే తూకం వేసి నమోదు చేసి కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా కొనసాగించేలా చర్యలు



తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

తీవ్ర ఎండల నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని, ముఖ్యంగా త్రాగునీటి సదుపాయం, విశ్రాంతి కోసం నీడ ఏర్పాట్లు, అవసరమైన చోట తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేయాలని ఇటీవలి కాలంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో రైతులు పంటల విక్రయం కోసం గంటల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండాల్సి వస్తోందని, ఈ పరిస్థితుల్లో తగిన సౌకర్యాలు లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, ముఖ్యంగా వృద్ధ రైతులు, మహిళా రైతులు తీవ్ర ఎండల కారణంగా అసౌకర్యానికి గురవుతున్నారని కలెక్టర్ తెలిపారు.

ప్రతి కొనుగోలు కేంద్రంలో చల్లని త్రాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ఫ్యాన్లు లేదా గాలి సౌకర్యం కల్పించే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదనంగా, అవసరమైతే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే విధంగా సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని తప్పనిసరిగా ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడడం ప్రభుత్వ ప్రాధాన్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు.

రబి సీజన్‌లో అకాల వర్షాలు కురిసే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ చేసే పంట తడవకుండా అన్ని విధాలుగా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ప్రతి కొనుగోలు కేంద్రంలో గన్ని బ్యాగులు తగిన మోతాదులో నిల్వ ఉంచాలని, అవసరమైనప్పుడు వెంటనే రైతులకు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని, అకాల వర్షాల కారణంగా ధాన్యం నష్టపోకుండా ఉండేందుకు ప్రతి కేంద్రంలో తప్పనిసరిగా తార్పాలిన్ కవర్లు (తాట్పల్లిన్) సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయం కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, అవసరమైన సదుపాయాలన్నీ సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటం అధికారుల ప్రధాన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు

అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తేనే కొనుగోలు ప్రక్రియ విజయవంతమవుతుందని పేర్కొంటూ, ప్రతి అధికారి తన బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాలని ఆదేశించారు. ఎలాంటి నిర్లక్ష్యం, ఆలస్యం చోటుచేసుకున్నా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు చరిత్రపుటల్లో నిలిచిపోతాయి

**అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వినరేందర్ రెడ్డి.**

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** నగరంలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వినరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ భారత దేశానికి చేసిన విశిష్ట సేవలు చరిత్ర పుటల్లో నిలిచిపోతాయన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ రాష్ట్రపతిగా, భారతదేశ మొదటి ఉపరాష్ట్రపతిగా అనేక సేవలు అందించారని మరియు వారి యొక్క పరిజ్ఞానంతో ప్రజలకు అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రజల యొక్క శ్రేయస్సు కోరిన గొప్ప రాజనీతిఘ్నుడని కొనియాడారు. ఆయన సేవలకు గుర్తింపుగా భారతదేశ ప్రభుత్వం అత్యున్నత పురస్కారమైన భారతరత్నతో సత్కరించి,ఆయన జన్మదిన



రోజును జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వానకాలం పంటల సాగుకు సన్నద్ధం కావాలి

**జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి**

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** వానకాలం పంటల సాగుకు సన్నద్ధం కావాలని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి రైతులకు సూచించారు. కరీంనగర్ ఏడిఏ కార్యాలయంలో శుక్రవారం వానకాలం ఖరీఫ్ పంటల సాగుకు సంబంధించి సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోయే వానకాలం సీజన్‌కు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికపై అధికారులు, సిబ్బందికి జిల్లా వ్యవసాయ అధికారి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వానకాలం సీజన్ ప్రారంభానికి ముందే రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ గురించి మాట్లాడుతూ భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం అమలు చేసే అన్ని సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, వంటి సేవలు ఫార్మర్ రిజిస్ట్రీకి తప్పనిసరి అనుసంధానమై ఉంటాయని,ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకోవడం తప్పనిసరి స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో ఎటువంటి లోపాలు లేకుండా ఏఈఓ లు గ్రామ స్థాయిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వచ్చే నెల లోపు 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానికంగా లేని రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ సమీప మీ సేవ కేంద్రాల్లో కూడా చేసుకొనే అవకాశం ఉందని తెలిపారు. ఏఈఓ లు ఈ సమాచారాన్ని రైతులకు తెలియజేయాలని సూచించారు. డిజిటల్ క్రాప్ బుకింగ్ కార్యక్రమాన్ని కూడా సమయానికి పూర్తి చేయాలని, ప్రతి రైతు పంట వివరాలు ఖచ్చితంగా నమోదు చేయడం ద్వారా భవిష్యత్తులో నష్టపరిహారం, ఇతర ప్రయోజనాలు సులభంగా అందుతాయని తెలిపారు. అందుకుగాను ఏఈఓలు, డిసిఎస్ వాలంటీర్స్ సమన్వయంతో పనిచేసి 100 శాతం డిజిటల్ క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని సూచించారు. పంటల మార్పిడిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొంటూ, ముఖ్యంగా పప్పు ధాన్యాలు, చిరు ధాన్యాలు, నూనె గింజలు సాగు చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురుని గుర్తించి, వారికి మట్టి పరీక్షలు, మట్టి ఆరోగ్యం, సమతుల ఎరువుల వినియోగంపై శిక్షణ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. దీని ద్వారా రైతులు సిఫారసు మేరకు ఎరువులు వాడి పంటల ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు దిగుబడులను పెంచుకోవచ్చని తెలిపారు. రైతులు తమ మొబైల్ నంబర్లను వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, తద్వారా యూరియా యాప్ , ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, వ్యవసాయ సలహాలు నేరుగా రైతులకు చేరేలా చర్యలు తీసుకోవచ్చని ఆమె వివరించారు. కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు ఉద్యానవన శాఖ, వెజిటేబుల్ వాలంటీర్స్ కూడా నియమిస్తుందని వారి సేవలు కూడా వ్యవసాయ విస్తరణ అధికారులు, వరి నుండి కూరగాయలు, ఆయిల్ ఫామ్ పంటలకు మార్పిడి చేయుటకు వారిని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రణధీర్ రెడ్డి, కరీంనగర్ అర్బన్, రూరల్, కొత్తపల్లి మండల వ్యవసాయ అధికారులు వంశీ కృష్ణ, సత్యం, సంతోష్ కుమార్, ఏఈఓ లు పాల్గొన్నారు.

## ఈ నెల 19న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

# విగ్రహావిష్కరణకు ఆహ్వానం

**ప్రారంభోత్సవానికి కల్వకుర్తి శాసనసభ్యులు**

**కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** వెల్జాల్ గ్రామంలో ఈ నెల 19న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ ప్రారంభోత్సవానికి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభిస్తారు. ఇట్టి కార్యక్రమానికి ఆహ్వానించిన వెల్జాల్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమని రాఘవేందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి తిరుమణి లచ్చయ్య గౌడ్, కృష్ణయ్య గౌడ్ మరియు గౌడ సంఘం సభ్యులు అయిల మల్లేష్ గౌడ్, సాయి కుమార్ గౌడ్, శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

